


www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 5, డిసెంబర్ 2025 పేజీలు:4


# హస్తం జోరు..

# కారు బేజారు

• పాలకుర్తిలో అభివృద్ధి–సంక్షేమం ఆకర్షించి కాంగ్రెస్‌లోకి చేరికలు • బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో చేరిక • అభివృద్ధి కోరుకుంటున్న ప్రజలు • కండువా కప్పి ఆహ్వానించిన ఝాన్సీ, యశస్విరెడ్డి





పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ ఒరుగంటి సైదులు)-డిసెంబర్ 4:

## పాలకుర్తి నియోజకవర్గంలో పలు మండలాలలో

కొడకండ్ల మండలంలోని చెరువు ముందు తండా, 100 మందికి పైగా కాంగ్రెస్‌లో చేరిక. తొర్రూర్ మండలంలోని అమర్ సింగ్ తండా సోషల్ మీడియా ఇన్చార్జి 8 వార్డు అధ్యక్షులు అలాగే భూక్య సాగర్ మాజీ బిఆర్ఎస్ 3 వార్డు అధ్యక్షులు సహా పలువురు నాయకులు బిఆర్ఎస్ రాజీనామా చేసి కాంగ్రెస్‌లో మిగతా 2లో..





# రెండేళ్లు అవుతున్నా.. సీఎం ఫోటో మార్చరా?



• నిద్రమత్తు వీడని వనపర్తి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు • దసరా పండుగ నుంచి బయో కెమిస్ట్రీ పరీక్షలకు తీవ్ర అంతరాయం • లక్షల రూపాయల ప్రజాధనంతో వెచ్చించిన జనరేటర్ నిరుపయోగం • తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రంపై అధికారుల పర్యవేక్షణ కరువు • సీఎం చిత్రపటంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి• బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

2





# హస్తం జోరు.. కారు భేజారు..

(మొదటి పేజీ తరువాయి)

చేరిక. పెద్దవంగర మండలాలలోని చిట్యాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు. మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రహీంతో పాటు పలు బి ఆర్ ఎస్  నేతలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే చేరిక. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రేరణగా పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేసే కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రతి నాయకుడికి గౌరవప్రద స్థానం లభిస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ కచ్చితంగా సరైన గుర్తింపు, బాధ్యతలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు.

## దావత్ల రాజకీయాలు

# ఉత్కంఠ రేపుతున్నాయి

- వాళ్ల దావత్కు పోయివస్తా ఓటు మాత్రం నీకే!

**భీమదేవరపల్లి, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 4:**

సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లు చూపుతున్న విచిత్రాలు అభ్యర్థులను ఖంగు తినిపిస్తు న్నాయి. పోటీలో ఉన్న ప్రతీ అభ్యర్థి గ్రామాల్లో దావత్లు ఏర్పాటు చేసి ఓటర్లను ఆహ్వా నిస్తుండడంతో, ఎవరి మాట కాదనలేక పిలిచిన ప్రతి దావత్కు ఓటర్లు హాజరవుతున్నా రు. దావత్లో ప్రత్యర్థి అభ్యర్థి కనబడితే "పిలిచినప్పుడు పోకపోతే బాగుండదు పోయినా ఓటు మాత్రం నీకే వేస్తా" అంటూ ఓటర్లు వారిని ఓదార్చుతున్నారు. మరికొందరు మరింత తెలివిగా ''అభ్యర్థి దావత్కు పిలిసిందు నీవు ఏమనుకోవద్దు" అని ముందుగానే చెప్పేసి, మరిద్దరి దావత్కు వెళ్లిపోతున్నారు. దావత్లతో పాటు ఇచ్చే మందు బ్రాండ్లు కూడా గ్రామాల్లో చర్చనీయాంశంగా మారాయి. "గా అభ్యర్థి ఇచ్చిన దావత్లో ఒక బ్రాండ్ ఈయన ఇచ్చింది మరో బ్రాండ్ ఇప్పుడైతే ఈయన మందు కాడనే కొంచెం పడుతుండు, ఏం గెలుస్తడో ఏ మో" అంటూ పెట్టింది తింటూనే దావత్ పెట్టిన వారినే మాటలు అనడం గ్రామాల్లో కొత్త సంస్కృతిగా మారింది.



# రెండేళ్లు అవుతున్నా.. సీఎం ఫోటో మార్చరా?

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 4:**

వనపర్తి జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిద్రమత్తు వీడటం లేదని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం వెనక వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో ఉన్న తెలంగాణ డయాగ్నొస్టిక్ డిస్ట్రిక్ట్ హబ్ను జెఏసి నాయకులతో కలిసి సందర్శించారు. టీహబ్లో నెలకొన్న సమస్యలపై రాచాల విలేకరులతో మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు టిహబ్పై పూర్తిగా నిర్లక్ష్యం తో వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా.. నేటికీ ఇంకా కెసిఆర్, హరీష్ రావులతో కూడిన ఫ్లెక్సీనే టీ హబ్ ముందు పెట్టడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అంటే అధికారులకు లెక్క లేదా? లేక వివక్ష చూపుతున్నారా అని ఫైర్ అయ్యారు. టీహబ్ వ్యవహారం చూస్తుంటే ప్రభుత్వాన్ని ప్రజల్లో బద్నాం చేయాలని టీహబ్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కుమ్మక్కై చేస్తున్న కుట్రలా అనిపిస్తుందని



ఆయన అనుమానం వ్యక్తం చేశారు. హబ్లో ఎంతో అధునాతన బయో కెమిస్ట్రీ యంత్రం చెడిపోతే నెలలు గడుస్తున్నా కూడా మరమ్మత్తులు చేయించడం లేదని, ఫలితంగా ప్రజలు, రోగులు వైద్య పరీక్షల కోసం ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్న కొందరు వైద్యుల వల్ల టీహబ్ నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రూ.17లక్షల ప్రజాధనం వెచ్చించి ఏర్పాటు చేసిన జనరేటర్ కూడా నిరుపయోగంగా మారిందని, ప్రస్తుతం సిటీ స్కానింగ్ ఎక్సరేలు తీయాలంటే ఉన్న జనరేటర్ సామర్థ్యం సరిపోవడం లేదన్నారు. కరెంటు పోతే టీ హబ్ లో సేవలు నిలిచిపోయే దుస్థితి నెలకొందని, తక్షణమే ఈ హబ్ లోని బయో కెమిస్ట్రీ యంత్రాన్ని మరమ్మత్తులు చేసి, టీహబ్కు అవసరమైన సామర్థ్యం కలిగిన జనరేటర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చిత్రపటాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టరును కోరారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఉన్న నియోజకవర్గంలోనే ఈ విధంగా వివక్ష చూపడం అధికారుల విధుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, రమేష్ గౌడ్, నరేందర్ సాగర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటా.. అధైర్య పడకండి..



- బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 4:**

కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులతో పాటు ప్రమాదం బారిన పడిన వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మేఘారెడ్డి భరోసా కల్పించారు. గురువారం ఖిల్లా గణ పురం మండలంలోని మామిడి మాడ గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన దేగలి బుచ్చన్న తుంటి ఎముక విరిగి బాధపడుతుండడంతో ఆయనను పరామర్శించారు. అలాగే 4రోజుల క్రితం మృతి చెందిన జానీ మియా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భారతి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఎన్నికల ప్రచార సరళిని గ్రామస్తులకు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, దానయ్య తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత ఎన్నికలకు పోలీసు శాఖ ఏర్పాట్లు

**-సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా.**
**-గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు.**
**-జర్నలిస్టు నేతలతో ఎస్పీ సునీతారెడ్డి మాటామంతీ.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని వనపర్తి జిల్లా ఎస్పీ సునీతారెడ్డి చెప్పారు. గురువారం టీయూడబ్ల్యూజే హెచ్ - 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు బక్షి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో విలేకరులు



జిల్లా ఎస్పీ సునీతారెడ్డిని ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఇటీవలే జిల్లా ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన ఆమె జిల్లా స్థితి గతులపై జర్నలిస్టులతో ఇష్టాగోష్టిగా చర్చించారు. ఈ జిల్లా ప్రజలు మంచి వారని.. అంతా చెబుతారని దీంతో వనపర్తి ఎస్పీగా తాను పనిచేయటం ఆనందంగా ఉన్నదన్నారు. జిల్లాలో మూడు విడతలుగా జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక గ్రామాలను ఇప్పటికే గుర్తించామని, అక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ ఫోర్స్ ప్రత్యేక ప్రణాళికతో సిద్ధం అయినట్లు ఆమె వివరించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, జర్నలిస్టులు సహకరించాలని కోరారు. ప్రతి గ్రామంపై నిఘా ఏర్పాటు చేశామని ఎన్నికల ఉల్లంఘన జరిగితే పోలీసులకు సమాచారం అందుతుందన్నారు. ఫిజికల్ సర్చింగ్ టీం, స్టాటస్టికల్ సర్చింగ్ టీం, రూట్ మొబైల్ టీంలు, స్ట్రైకింగ్ ఫోర్సెస్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్, రిజర్వ్ ఫోర్స్ లను ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. జిల్లా బార్డర్లలో పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, డబ్బు ,మద్యం పంచకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసు శాఖకు సహకరించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉన్నదన్నారు. జిల్లా స్థితిగతులపై జర్నలిస్టులతో ఎస్పీ స్నేహపూర్వకంగా చర్చించారు. సమావేశంలో జిల్లా జర్నలిస్టులు నరసింహ రెడ్డి, శ్రీనివాస యాదవ్, భాను ప్రకాష్, సుంకరి రమేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇషాన్ పాషా పై చర్యలు తీసుకోవాలి : రైస్ మిల్లర్ శివప్రసాద్ రెడ్డి.

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:
జిల్లా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా విధులు నిర్వహించే ఇషాన్ పాషాపై చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్ శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జిల్లా సివిల్ సప్లై కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ మిల్లర్లకు ధాన్యం కేటాయింపులలో చేతివాటం ప్రదర్శిస్తున్నాడని అందులో భాగంగానే పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలో గల వారాహి ఇండస్ట్రీస్ కు ధాన్యం కేటాయింపులలో చిన్న చిన్న ఒడిదుడుకులను సరి చేసేందుకు తనతో 55000 ఫోన్ పే ద్వారా ట్రాన్స్ఫర్ చేయించుకున్నట్లు వారాహి ఇండస్ట్రీస్ యజమాని శివప్రసాద్ రెడ్డి బుధవారం జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇషాన్ పాషా పై అధికారులు నిష్పక్షపాత విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సర్పంచ్ బరిలో న్యాయవాది సిక ప్రదీప్

నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 04 భీమదేవరపల్లి :
మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఈసారి సర్పంచ్



ఎన్నికలు రాజకీయ ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. యువ న్యాయవాది సిక ప్రదీప్ పోటీకి దిగడంతో గ్రామ రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. చదువు, నైతికత, సేవా మైండ్‌సెట్ కలిగిన నాయకుడు ముందుకు రావడంతో మార్పు కోరుకునే ఓటర్లలో కొత్త ఆశలు పుట్టుకొచ్చాయి. గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు మళ్లీ గాడి పట్టాలంటే విజన్ ఉన్న నాయకత్వం అవసరమని భావిస్తున్న ప్రజలు ప్రదీప్ వైపు ఆకర్షితులవుతున్నారు. న్యాయరంగ అనుభవం ఉండటంతో గ్రామ సమస్యలను సరైన విధంగా అర్థం చేసుకుని పారదర్శక పరిపాలన అందించగలడన్న నమ్మకం పెరుగుతోంది. యువత, మహిళలు, ఉద్యోగ వర్గాలు ఆయనను మద్దతు పలుకుతుండడంతో ఎన్నికల పోటీకి కొత్త రంగులు చేరాయి. సిక ప్రదీప్ రాజకీయ రంగప్రవేశం కొత్తపల్లి గ్రామానికి నూతన దిశనిచ్చే అవకాశం ఉందని గ్రామస్తుల అభిప్రాయం.

## దత్త జయంతి సందర్భంగా భిక్షాటన ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 4
శ్రీ లోపలి కోట హనుమాన్ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు దత్త జయంతి సందర్భంగా లోపలి కోట హనుమాన్ మందిరం నుండి భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ లోపలి కోటలోని దుకాణాలు మరియు ఇంటింటికి వెళ్లి బిగ్ షాట్ అన్న కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆ పరమశివుడే దత్తాత్రేయ రూపంలో వచ్చారని భావించి భక్తులు తమకు తోచినవి ధనం, ధాన్య రూపంలో బిక్ష వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర్, పోలా నిర్మల మనోహర్, గాజుల అశోక్, మునిపల్లి రామకృష్ణ, మధ్యలరమేష్, నాగారం పెంటయ్య, మునిపల్లి విశ్వనాథం, బిట్ల ప్రేమ్ కుమార్, పద్మ మల్లేశం, పద్మ గణేష్, గున్నాల శివ, బాలరాజు, పోల సతీష్ కుమార్ ,సోలాపురం నవీన్ కుమార్, సోలాపురం శ్రావణ్ కుమార్, జిలేబి కన్నా,రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా పరశురాం

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 4
మర్పల్లి మండల్ పట్లూర్ గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు పక్కనే పట్లూరు మాజీ ఎంపిటిసి స్వప్న సురేష్ తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కల ప్రజలు నెరవేరుస్తారని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పరశురాం తెలిపారు



అందరూ కలిసి ఒక్కసారి అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని సురేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థి పరశురామును ప్రజలు భారీ మెజార్టీతోగెలిపిస్తారని మాజీ ఎంపిటిసి స్వప్న , సురేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో యువకులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు తెలిపారు.

## ఉప్పరగూడెం గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు డిసెంబర్ 04



పెద్దవంగర మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దుంపల శ్రీదేవి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ, రాజేందర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఉప్పరగూడెం గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి, ఆదరించాలని, ఉప్పరగూడెం గ్రామ సర్పంచ్ గా గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, ప్రజలు ఇచ్చే విశ్వాసం, మద్దతుతో నిత్యం గ్రామంలో ఉంటూ గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

## రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హిందూ సమాజానికి ప్రమాదం



**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్**

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 4
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హిందూ సమాజానికి ప్రమాదకరం ఈవిషయం తెలంగాణ హిందూ సమాజం గుర్తించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ పేర్కొన్న రు. హిందూ దేవుళ్లపై రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలకు నిరసనగా యువమోర్చ అధ్యక్షులు ఆకాష్ ఆధ్వర్యంలో బీరంగూడ గుట్టకమాన్ దగ్గర రాస్తారోకో నిర్వహించి శివ లింగానికి రేవంత్ రెడ్డి కి బుద్ది జ్ఞానాన్ని ప్రసాదించాలని విన్నవించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డీ వాక్యాలు హిందూ దేవాళ్లపై అత్యంత దారుణమని జూబ్లీహిల్స్ లో గెల్చిన కండలవురముతో మైనార్టీలకు ఊడిగం చేస్తూ వారి మెప్పు పొందడానికి హిందూ దేవతలను అవహలేనా చేస్తూ మాట్లాడటం దారుణమని క్షచితంగా రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీని తెలంగాణ లో హిందూ సమాజం తరిమికోడతారని హెచ్చరించారు ఇప్పటికైనా హిందూ సమాజం చైతన్యం కావాల్సినఅవసరం ఉందని పేర్కొన్నారు.
ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆగరెడ్డి యువమోర్చ అధ్యక్షులు ఆకాష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు శ్రావణ్ రమేశరెడ్డి ప్రభాకర్ మహిళా మోర్చా అధ్యక్షులు స్వప్న ప్రధాన కార్యదర్శి తులసి రఘుపటేల్ రమాదేవి మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయితో ముగ్గురు యువకుల అరెస్ట్

నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 04 భీమదేవరపల్లి :
మండలం లోని కొప్పూరు గ్రామ శివారులో గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను అరెస్ట్ చేసినట్టు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు మాదకద్రవ్యాలను తీసుకుంటు న్నారనే సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీ చేయగా బైక్‌పై ముగ్గురు యువకులు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి తెల్లని కవర్లో 100 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. విచారణలో నిందితులు మడ్డ అనిల్, యండి తాహిర్, రాచపల్లి సిద్దు హుజురాబాద్‌కు చెందినవారని ఎస్సై పేర్కొన్నారు. కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్ కు పంపినట్లు ఎల్కతుర్తి సీఐ రమేష్ తెలిపారు.



## దత్తాత్రేయ మందిర నిర్మాణానికి విరాళము అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ ఆకుల శివకుమార్

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 4

పట్టణంలోనిహోశ్రీ సంగమేశ్వర మందిరంలో గురువారం దత్త జయంతి. మాధవానంద సరస్వతి వారిహో జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ భక్త బృందం. ఆలయ పూజారులు జి మోహన్రావు. బి ఎన్ శంకర్రావు. బియన్ నారాయణరావు ల ఆధ్వర్యంలో ఆలయంలోహోస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం సంగమేశ్వర భజన భక్త బృందం. మహిళా భక్త బృందం సామూహిక దత్త జోలి కార్యక్రమంలో పట్టణంలో ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి భిక్షాటన చేశారు. రాత్రి ఏడు గంటలకు దత్తాత్రేయ డోలారోహణం. జయంతిఉత్సవాల్లో పలువురు నూతన దత్తాత్రేయ మందిర నిర్మాణం కోసం విరాళాలు అందజేశారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ భజన భక్త బృందం ఆకుల శివకుమార్. మల్లికార్జున పూర్ణచందర్. మారేపల్లి చిన్న శివకుమార్. మునిగి మల్లేశం. రామ్ రెడ్డి. సుధాకర్. ప్రభాకర్. పరమేష్. అడివయ్య. సుబ్రహ్మణ్యం. మణికంఠ. మహిళ భక్త బృందం శ్రీమతి లీలావతి మోహన్ రావు. జయంతి. నాగ శైలజ. స్వప్న. నీరజ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బలరాం అనిత శ్రీనివాస్ ప్రచార కార్యక్రమం

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్. 4



సదాశివపేట మండలంలోని ఇశ్రితాబాద్ గ్రామంలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బలరాం అనిత శ్రీనివాస్ ప్రచార కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం శ్రీనివాస్, కట్టేకోసే శ్రీనివాస్, సయ్యద్ హాజీ, రసూల్, మోసిన్నవీన్ సునీల్,రాములు మిగతా కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు తెలపడం జరిగింది.

## ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచ్ కు మార్కెట్ డైరెక్టర్ చిరు , శ్రీకాంత్ గౌడ్ సన్మానం

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 4

సదాశివపేట మండలంలోని మిలగిరి పేట గ్రామపంచాయతీ లో సర్పంచుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎండి షాబుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్ కలిసి మెలిగిరి పేట సర్పంచ్ షాబుద్దీన్ ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరి స్తున్నారని సర్పంచును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారానే తెలిసిపోతుందన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో గ్రామా భివృద్ధి చేసుకోవచ్చని ఏకగ్రీవంగా ఎన్నుకున్న షాబుద్దీన్ కు చిరు సూచించారు.

# మాణిక్ ప్రభు మందిరంలో ఉత్సవాలు



నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 4

శ్రీ మాణిక్ ప్రభు మందిరం ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు దత్త జోలి పూజ, దీపార్చన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ భవాని లలిత మండలి వారి ఆధ్వర్యంలో దత్త దినోత్సవ హరికథ కార్యక్రమం మరియు డోలారోహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిదానందం, ఓదెల మాణిక్ రావు, విజయకుమార్, రాజు, సుధాకర్ రెడ్డి, కృష్ణ, మనోహర్, శ్రీధర్, ప్రభు, రఘు, వెంకటేశం, రాములు, ప్రభు, కృష్ణ పంతులు, మురళి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాంకు ఖాతాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు డిసెంబర్ 04




విద్యార్థులు బ్యాంకు ఖాతాల ప్రాముఖ్యతను అవగాహన చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు, నాంచారి మడూర్ శాఖ అసిస్టెంట్ మేనేజర్ ఇమాద్ మరియు బ్యాంకు కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. గురువారం అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం కళాధర్ అధ్యక్షతన ఈ అవగాహన సమావేశం జరిగింది. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు ఖాతాల ప్రాముఖ్యత, సేవింగ్ అలవాటు, అలాగే సైబర్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. విద్యార్థులు ఈ సలహాలను ఆసక్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రమేష్ కుమార్, రవి, సింహాద్రి, మహబూబ్ ఆలీ, నర్సయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నవంగరలో అభివృద్ధి శంఖారావం

## సర్పంచ్ అభ్యర్థి శివరాత్రి యాకయ్య ఉత్తేజక హామీలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు డిసెంబర్ 04



పెద్దవంగర మండల చిన్నవంగర గ్రామంలో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజల ఆశలను నెరవేర్చే నాయకుడిగా శివరాత్రి యాకయ్య ముందుకు వచ్చారు. గ్రామ అభివృద్ధి పట్ల తనకున్న అంకితభావాన్ని చూపుతూ ప్రజల ముందుకు పలు కీలక హామీలను ఉంచారు.

"ప్రతి ఇంటికి సేవ, ప్రతి వాడకు అభివృద్ధి" అనే నినాదంతో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని యాకయ్య సంకల్పించారు.

**యాకయ్య ప్రకటించిన అభివృద్ధి హామీలు:**

శ్మశానవాటిక బోర్ నుంచి ప్రామికోన్నత పాఠశాల వరకు నిరంతర స్వచ్ఛమైన నీటి సరఫరా.

ముత్యాలమ్మ గుడి పరిసరాల్లో దృఢమైన ప్రహరి గోడ నిర్మాణం.

వాడవాడ ప్రాంతాల్లో డ్రైనేజ్ కాలువల పూర్తి పనులు, పరిశుభ్రతకు ప్రాధాన్యం.

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు సురక్షితంగా ఆడుకునేందుకు సీసీ రోడ్డు ఏర్పాటు.

ఎస్సీ కాలనీలో మైసమ్మ గుడి నిర్మాణం.

యాదవ వర్గానికి ఇప్పటివరకు ఆలయం లేని నేపథ్యంలో గంగాదేవి ఆలయం నిర్మాణం.

ముదిరాజ్ వాడలో పెద్దమ్మ గుడి నిర్మాణం.

గ్రామంలోని ప్రతి వర్గానికి సమాన వసతులు %–% సమగ్ర అభివృద్ధి హామీ.

గ్రామ ప్రజల ఆశీస్సులు, ఆశలు, అభిలాషలే తన శక్తి అని యాకయ్య పేర్కొన్నారు. చిన్నవంగరను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపేందుకు ప్రజల సహకారం ఉంటే ఏ పని అసాధ్యం కాదని నమ్మకం వ్యక్తం చేశారు.

"మా చిన్నవంగర%ొ% మా బాధ్యత
మీ ఓటు %–% మా గ్రామ భవిష్యత్తు"

అభివృద్ధి పట్ల అంకితభావం కలిగిన నాయకుడిగా గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించాలని, రాబోయే ఎన్నికల్లో విజయం దిశగా నడిపించాలని యాకయ్య గ్రామస్థులను కోరారు.



## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేసిన పూర్వ విద్యార్థి నవీన్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు డిసెంబర్ 04

ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం వార్షిక పరీక్షల మెటీరియల్ ను పూర్వ విద్యార్థి అయిన నవీన్ కుమార్ (విద్యుత్ శాఖ ఎల్ ఏ ఎం ఎల్ ) హుస్సేన్ ఎగ్జామ్ పాడ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం అయిన కళ్ళెం వెంకటరెడ్డి మాట్లాడుతూ. విద్యను అభ్యసించిన పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ ను అందజేయడం శుభపరిణామం అని ప్రశంసించారు. ఇలాగే పూర్వ విద్యార్థులు చదువుకున్న స్కూల్స్ అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో %రాజు% మధు పూర్వ విద్యార్థులు మహేందర్ రాజేష్, రాకేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శిల్పారెడ్డిని పరామర్శించిన నాచారం బీజేపీ నేతలు

నాచారం డిసెంబర్ 4 నేటి ఫోకస్ న్యూస్:



సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవీ%–%దేవతలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ పిలుపుతో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో పోలీసులు చేసిన దాడిలో ఆమె బొటనవేలు ఫ్రాక్చర్ అయిన ఘటనపై ఆందోళన వ్యక్తమవుతోంది. గాయపడిన శిల్పారెడ్డిని డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వారి నివాసంలో బీజేపీ నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చావ్ ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, ప్రకాశ్, పాదం వెంకటేష్, ఉదయకిరణ్ రెడ్డి, ఆనంద్ గుప్తా, నవీన్ గౌడ్, నవీన్ రెడ్డి, బాలు, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులమ్మ గుడి కూల్చారని వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 4



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ లో రోడ్డు విస్తరణ లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న నాగులమ్మ గుడిని కూల్చి వేశారని స్థానికులు, బీజేపీ నాయకుల దృష్టికి తీసుకురాగానే.. వెంటనే స్పందించి ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ %ణతీ% అంజిరెడ్డి , బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి పలువురు బీజేపీ నాయకులతో ఘటన స్థలిని పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడడం జరిగింది.